ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి సేవలు

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత కల్పించి అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి తెలిపారు. బుధవారం కదిరి ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతి సేవ అందుబాటులో ఉందన్నారు. సాధ్యమైనంత వరకు రెఫరెన్స్‌లు తగ్గించే విధంగా సిబ్బంది చొరవ చూపాలన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో డాక్టర్లు అందించిన సేవలతో ఉమ్మడి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. డాక్టర్లను అభినందించారు. రాబోవు రోజుల్లో మరిన్ని వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రూ. 18 కోట్లతో నిర్మిస్తున్న ఆస్పత్రి భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఎన్పీ కుంట: ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఆయల నిర్మాణానికి భూమిపూజ

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని నడింబోటు గుట్టపై సుమారు రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించనున్న వైకుంఠనారాయణస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైకుంఠనారాయణస్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వశిష్టాశ్రమ లలితాపీఠం వ్యవస్థాపక పీఠాధిపతులు స్వరూపానందస్వామితో శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. గణపతిపూజ, భూతోచటనము, మహాసంకల్పం, మహాగణపతిపూజ, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, నవగ్రహపూజ, మహాగణపతి హోమం, సుదర్శన హోమం వంటి పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ నిర్మాణంపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏర్పాటైన సోలార్ పవర్‌ప్రాజెక్ట్ ద్వారా విడుదలైన సీఎస్ఆర్ నిధులతో మండల కేంద్రంతో పాటు పి కొత్తపల్లి, పెడబల్లి పంచాయతీలలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరలో రూ.70 లక్షల సీఎస్ఆర్ నిధులతో మండల కేంద్రంలో 3, పి కొత్తపల్లి పంచాయతీలో 2, పెడబల్లి, బలిజపల్లి పంచాయతీలలో ఒక్కొక్కటి చొప్పున ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్‌లు మంజూరయ్యాయని, వీటికి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ సభ్యుడు కొత్తరంగారెడ్డి, బీసీనేత బాలక్రిష్ణనాయుడు, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, సోలార్ పవర్‌ప్లాంట్ సివిల్ డీఈఈ శివశంకర్‌నాయుడు, ఏఓ లోకేశ్వరరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, ఓబులరెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పార్టీసీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, ఆటోకిష్టా, రామచంద్ర, రంగారెడ్డి, అనిల్‌నాయుడు, చెన్నకేశవరెడ్డి, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కార్గో ఆదాయం పెంచుదాం


గేట్ మీట్ నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: ఏపీఎస్ఆర్టీసీలో పార్సిల్ డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం డిపో గ్యారేజీ ఆవరణంలో డీఓం మైనోద్దీన్ ఉద్యోగులతో గేట్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోలో ఉద్యోగులందరూ మాసోత్సవాల్లో కనీసం నాలుగు డోర్ డెలివరీలు చేయాలన్నారు. బుక్ చేసిన పార్శిల్‌ను డిపోకు వచ్చిన గంటలోగా డోర్ డెలివరీ చేయాలన్నారు. సంస్థకు కార్గో ఆదాయాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హరిత,సూపర్‌వైజర్ శ్రీనివాసులుతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

మొబైల్ ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

బత్తలపల్లి: మండలంలో నిర్వహిస్తున్న మొబైల్ ఆధార్ వారోత్సవాల క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సాయిమనోహర్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..26న అప్పరాచెరువు,పోట్లమర్రి, బత్తలపల్లి, 27న రామాపురం, డి.చెర్లోపల్లి, మాల్యవంతం, 28న దంపెట్ల, సంజీవపురం, ఈదుల ముష్టూరు సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అ'పూర్వ' సాయం


షామీర్ కుమార్తెకు ఆర్థిక సాయం చేస్తున్న స్నేహితులు

కదిరి అర్బన్: మండల పరిధిలోని పట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1997–98 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు బుధవారం తమ స్నేహితుడి కుమార్తె విద్యాభ్యాసం కోసం రూ.41 వేల ఆర్థికసాయం అందించారు. చిప్పలమడుగు గ్రామానికి చెందిన షామీర్‌బాషా కుమార్తె సదాఫికి జేఎన్‌టీయూ అనంతపురంలో ఎంబీఏలో సీటు వచ్చింది. పేదరికంతో ఇబ్బంది పడుతున్న షామీర్‌బాషకు ఫీజు కట్టడం ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న షామీర్ బాషా స్నేహితులు తామున్నామని అండగా నిలిచారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు


పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

బత్తలపల్లి: మండలంలోని రాఘవంపల్లి గ్రామ సమీపంలో బొడ్డు రామ్మోహన్ సాగు చేసిన ఆముదం పంటలో బుధవారం అధికారులు కోత ప్రయోగాలు నిర్వహించారు. కేజీ 400 గ్రాముల దిగుబడి వచ్చింది. అదే గ్రామంలోని సర్వే నంబర్ 18–4లో సాగు చేసిన శ్రీనివాసులు పొలంలో ప్రయోగాలు చేయగా, 350 గ్రాముల దిగుబడి దక్కింది. ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఉపగణాంకాధికారి గోపాల్ ఆధ్వర్యంలో సహాయ గణాంకాధికారి డాక్టర్ కేఎస్ లక్ష్మీనరసింహశర్మ, వీహెచ్ఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో వీటిని నిర్వహించారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

చెన్నేకొత్తపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 27 తేదీన ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గంగావతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని సూచించారు.

హౌసింగ్ ఏఈగా సుమన్‌నాయక్


ఏఈ సుమన్ నాయక్

నల్లమాడ: గృహ నిర్మాణ శాఖ మండల ఇంజినీర్‌గా సుమన్‌నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. లేపాక్షి మండలంలో విధులు నిర్వహిస్తూ సెలవుపై వెళ్లిన తనను ఉన్నతాధికారులు నల్లమాడకు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో ప్రభుత్వ పక్కా గృహాల నిర్మాణం పూర్తయ్యేలా తనవంతు చర్యలు తీసుకుంటానని, ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని ఏఈ తెలిపారు.

అభినందన


పీడీ సుహాసిని

ఎన్పీకుంట: మహిళల కబడ్డీ విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొన్న పీడీ సుహాసినిని మండల విద్యాశాఖ అధికారులు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియంలో అక్టోబర్ 16 నుంచి 20 వరకు 'ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్' నిర్వహించారన్నారు. మహిళల కబడ్డీ విభాగంలో ఆంధ్ర జట్టుకు మండల పరిధిలోని టీ.ఎస్.పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న బి.సుహాసిని ఎంపికై పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు జాతీయ స్థాయిలో మూడో స్థానం పొందిందన్నారు. ఇందులో భాగంగా పీడీ సుహాసినిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

జాగ్రత్తలు పాటిస్తే బెట్ట నివారణ

తలుపుల: వర్షాధారం కింద సాగు చేసిన పంటలు బెట్టను తట్టుకోవడానికి సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి ఎస్.షాదాబ్ సూచించారు. బుధవారం మండలంలోని గరికపల్లి, ఒబులరెడ్డిపల్లి సమీపంలో వేరుశనగ పంట పొలాలను ఆయన పరిశీలించారు. బెట్టను తట్టుకోవడానికి 13-0-45 (పొటాషియం నైట్రేట్) (కేజీ-ఎకరాకు) 5 గ్రాములు-1 లీటర్ నీటికి కలిపి పిచకారీ చేయాలని, లేకుంటే 19-19-19 (కేజీ-ఎకరాకు) 5 గ్రాములను లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. యూరియా-(2కేజీ-ఎకరాకు) 10 గ్రాములు- లీటర్ నీటిని కలిపి పిచికారీ చేయాలని వివరించారు.

కరపత్రాల విడుదల

ధర్మవరం అర్బన్: చెకుముకి సైన్స్ సంబరాలను సద్వినియోగం చేసుకోవాలని జనవిజ్ఞానవేదిక గౌరవాధ్యక్షుడు వాసుదేవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషులు తెలిపారు. స్థానిక సూర్య స్కూల్‌లో బుధవారం జేవీవీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబరు 10న పాఠశాలస్థాయి, 30న మండలస్థాయి, డిసెంబర్ 17న జిల్లాస్థాయి, 2024 జనవరి 27,28లలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నామని తెలిపారు. వివరాలకు 9440013513, 8008158628 లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు మహేంద్రరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ భాస్కర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు పంతుల చెరువు వేలం

నల్లచెరువు: పంతులచెరువు గ్రామ చెరువును చేపల పెంపకం కోసం శుక్రవారం వేలం వేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి విజయ్, సర్పంచ్ స్వర్ణలత బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రూ.2 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

వైకేపీ సిబ్బందిపై ఆగ్రహం

నల్లచెరువు: మండల కేంద్రంలోని మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైకేపీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఐఎఫ్ జెండర్ ఉన్నతి శ్రీనిధికి సంబంధించి 2022 సంవత్సరం మార్చి వరకూ 90 శాతం ఉన్న రికవరీలు, 2023 సెప్టెంబర్ నెలకు వచ్చేసరికి 19 శాతానికి పడిపోయిందంటూ వెలుగు సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 8 వీఓలకు సంబంధించిన శ్రీనిధి సంఘం సభ్యులపై అప్పు లేకున్నా దాదాపు 10 లక్షలు ఓడీ ఎందుకు వచ్చింది, ఈ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. తనకల్లు మండలం బొంతలపల్లి తులసి విఓ నుంచి దామవాండ్లపల్లి తులసి విఓకు రూ. 2 లక్షల 35 వేలు బదిలీ చేసుకుని మళ్లీ పక్క మండలానికి ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. పద్ధతి మార్చుకుని విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శకుంతల, ఏపీఎం రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కదిరి టౌన్: బోయరామన్నగారిపల్లికి చెందిన చంద్ర (52) బైకులో కదిరి నుంచి స్వగ్రామానికి మంగళవారం రాత్రి వెళ్తుండగా కుటాగుళ్ల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొంది. చంద్ర అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. భార్య ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన వారి బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రామచంద్రారెడ్డి (60) ఇటీవల బైకు ప్రమాదంలో మృతి చెందాడు. సాతార్లపల్లికి చెందిన ఉత్తన్న (45) తీవ్ర అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దు.. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, అబ్జర్వర్లు మాధవరెడ్డి, ఫోటో సాయి, నాయకులు మల్లిరెడ్డి, ఆదెప్ప, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండలం యాదాలంకపల్లి గ్రామపంచాయతీ రామసాగరానికి చెందిన వడ్డి చిన్న పెద్దన్న గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి నిత్యావసర వస్తువులతోపాటు విలువైన సామగ్రి కాలిపోయిన సంగతి తెలిసినదే. బుధవారం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ వెంకటకృష్ణ చౌదరి, వైస్ చైర్మన్ ఆదినారాయణ, సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ కేశవనాయుడు, హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ గంగరాజు కుటుంబాన్ని ఆదుకుంటాం

ఓడీచెరువు: వలంటీర్ గంగరాజు కుటుంబానికి ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కొండంత భరోసా ఇచ్చారు. అక్టోబర్ 3న కదిరి నుంచి స్వగ్రామం మహమ్మదాబాద్ క్రాస్‌కు తిరుగు ప్రయాణంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున గంగరాజు మృతి చెందాడు. మృతదేహానికి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటామని, అధైర్యపడవద్దన్నారు. కొంత మేర ఆర్థిక సహాయం అందచేసి, ప్రభుత్వ పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, జెడ్పీటీసీ కుర్లి దామోదర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్ భాష, అగ్రి అడ్వైజరీ చైర్మన్ లక్షిరెడ్డి, యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జౌళి బాబా, ఎంపీటీసీ గంగులప్ప, వీరాంజినేయులు, మలక అశ్వర్థరెడ్డి, ఇద్దే భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బ్యాంకు సేవలు వినియోగించుకోండి

తనకల్లు: ఏడీసీసీ బ్యాంకు ఖాతాదారులకు, ప్రజలకు అందజేస్తున్న సేవలను వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మీ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవార ఏడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక సాక్షరత అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సహకార బ్యాంకులో అతి తక్కువ వడ్డీకి అన్ని రకాల రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న పాల వెల్లువ కింద పాడి ఆవుల పెంపకం కోసం రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు రుణం, క్రాప్‌లోన్లు రూ. 3 లక్షలు వరకూ, చిరు వ్యాపారులకు రూ. 10 వేల రుణాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గోల్డ్ లోన్లు, కమర్షియల్ క్రాప్ లోన్లు, మహిళా సంఘాలకు రుణాలు, గొర్రెల పెంపకం, దీర్ఘకాలిక రుణాలు, హార్టికల్చర్, డిపాజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తామన్నారు. సమాచారం కోసం బ్యాంకులో సంప్రదించాలని సూచించారు. ఫీల్డ్ సూపర్‌వైజర్ మల్లికార్జున, సీఈఓలు సుధాకర్, మల్లికార్జునరెడ్డి, సుబ్బిరెడ్డి, సీసీలు వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెప్పోత్సవం..కడు వైభవం


తెప్పోత్సవంలో కన్యకాపరమేశ్వరిదేవి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శివానగర్ తిక్కస్వామి ఆలయం సమీపంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత వన విహారిణి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా కన్యకాపరమేశ్వరిదేవిని రోజూ ఒక్కో అలంకరణ చేశారు. దసరా ముగింపు సందర్భంగా వన విహారిణి కార్యక్రమ వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెప్పోత్సవం చేపట్టారు. ప్రత్యేకంగా తయారు చేసిన తెప్పపై పూల అలంకరణ మధ్య వాసవీమాతను ప్రత్యేక పూలతో అలంకరించి తెప్పోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీ మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణం పూర్తి


నూతన రామాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

తలుపుల: మండలంలోని గంజివారిపల్లి ఎస్సీ కాలనీలో రామాలయ భవన నిర్మాణం పూర్తయ్యింది. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ ఎం.పురుషోత్తంరెడ్డి తన సొంత నిధులతో ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్‌అహ్మద్, ఎస్ఐ మగ్బూల్‌బాషా, రాజగోపాల్‌రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి


సీఎస్‌డీటీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బత్తలపల్లి: ప్రభుత్వం 'శ్రీసత్యసాయి'ని కరువు జిల్లాగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న డిమాండ్ చేశారు. బుధవారం బత్తలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో కలిసి సీఎస్‌డీటీ శారదకు రైతాంగ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు ఎండిపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఎకరానికి రూ.40వేలు అందించాలన్నారు. పంటలకు మద్దతు ధర దక్కేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మవరం డివిజన్ అధ్యక్షులు సాకే లక్ష్మన్న, నారాయణస్వామి, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలి

కదిరి అర్బన్: జిల్లాలోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు రైతు సమస్యలపై ధర్నా నిర్వహించారు. రైతు రుణాలు సత్వరం మాఫీ చేయాలనే, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కార్యాలయ ఏఓ సుబ్బలక్ష్మీకి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో పలువురు రైతులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


సీఐ అశోక్‌కుమార్

ధర్మవరం అర్బన్: ధర్మవరం టూటౌన్ సీఐగా అశోక్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. టూటౌన్ సీఐగా పనిచేస్తున్న రాజా బదిలీపై కడపకు సెప్టెంబర్ 5న వెళ్లారు. అప్పటి నుంచి వన్‌టౌన్ సీఐ సుబ్రమణ్యం ఇన్‌చార్జ్ సీఐగా బాధ్యతలు కొనసాగించారు. పుంగనూరు నియోజకవర్గం గంగవరం నుంచి సీఐ అశోక్‌కుమార్ బదిలీపై ధర్మవరం టూటౌన్‌కు వచ్చారు. సీఐ అశోక్‌కుమార్‌కు టూటౌన్ పోలీసులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో నిమజ్జనం


నిమజ్జనానికి తరలివెళ్తున్న అమ్మవారి విగ్రహం

బత్తలపల్లి: బత్తలపల్లిలో ధర్మవరం రోడ్డుకు ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. భారీ వాహనంపై ఊరేగింపుగా ప్రధాన రహదారుల వెంబడి తీసుకువచ్చారు. కేరళ సంగీత వాయిద్యాలతో పాటు డప్పుల మోత, ఉరుముల శబ్దాలు, బాణసంచా మిరమిట్ల మధ్య దుర్గామాత దేదీప్యమానంగా వెలుగొందింది. అనంతరం చిత్రావతి నదిలో నిమజ్జనం చేశారు.

వ్యక్తిపై దాడి

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన ముత్యాలప్ప అనే వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చేనేత రంగుల అద్దకం ఫ్యాక్టరీలో పనిచేసే ముత్యాలప్పను బుధవారం ఇందిరమ్మకాలనీ వద్ద పట్టణానికి చెందిన హరి, అతని స్నేహితుడు యోగిలు రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. ఒక అమ్మాయి, అబ్బాయి పెళ్లి చేసే విషయంలో ముత్యాలప్ప సహాయం చేశాడనే అనుమానంతో దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు తెలిపాడు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో ముత్యాలప్ప వైద్య చికిత్సలు పొందుతున్నాడు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మర్తాడులో 'ఆరోగ్య సురక్ష'

ముదిగుబ్బ: మర్తాడు గ్రామంలో బుధవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ ఎస్వీ కృష్ణారెడ్డి తనిఖీ చేశారు. రోగులకు వైద్య సిబ్బంది పలు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేశారు. పోషణ కిట్లు అందజేశారు. సర్పంచ్ శివారెడ్డి, ఎంపీటీసీ మధుసూదనాదేవి, నాయకులు సేవే నాయక్ ఉన్నారు.

చిరుతల సంచారంతో భయంభయం

బత్తలపల్లి: మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామ సమీపంలో చిరుతలు సంచరిస్తున్నట్లు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు, ఫారెస్టు అధికారుల నుంచి స్పందన లేదు. గత బుధవారం రామాంజులపల్లి రైల్వే స్టేషన్ వద్ద రైలు ఢీ కొని చిరుతపులి మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ మరో రెండు చిరుతలు తప్పించుకున్నాయని రైల్వే సిబ్బంది చెప్పారని గ్రామస్తులు అంటున్నారు. నాలుగు రోజుల క్రితం చిన్నేకుంటపల్లి రైల్వే స్టేషన్ పరిసరాలలో చిరుత కనిపించినట్లు గొర్రెల కాపర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిసింది. పత్యాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రెండు రోజుల క్రితం కాలిబాటన కట్టకిందపల్లి నుంచి డి.చెర్లోపల్లికి వస్తుండగా మామిడి తోట వద్ద కుక్కను ఎత్తుకొని చిరుత పారిపోయినట్లు గమనించారని, భయంతో ఆయన డి.చెర్లోపల్లికి చేరుకుని గ్రామస్తులతో చెప్పినట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇంత జరుగుతున్నా అధికారులు గానీ, ఫారెస్టు అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అక్కమ్మ గార్ల కొండల సమీప గ్రామాలైన డి.చెర్లోపల్లి, పత్యాపురం, నల్లబోయనపల్లి, కాటమకుంట, ముద్దనపల్లి, ఓబుళాపురం, వరదాపురం, విశ్వనాథపురం తదితర గ్రామాల ప్రజలు పశువులను, గొర్రెలు, మేకలను కాపర్లు మేపులకు తీసుకువెళ్లేవారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేవారు. ఆయా గ్రామాల చుట్టూ ఎత్తైన కొండలు ఉండడం, కొండల మీదుగా బుక్కపట్నం ఫారెస్టు అడవులలోకి వెళ్లడానికి ఆస్కారం ఉందని అక్కడ నుంచే చిరుతలు వచ్చి ఉంటాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిరుతలను నిర్బంధించేలా చూడాలని సర్పంచు గుజ్జల రమాదేవి ద్వారా ఫారెస్టు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, చిరుతల సంచారం నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని మండల పశు వైద్యాధికారి గుర్నాథరెడ్డి గ్రామీణులను హెచ్చరించినట్లు సమాచారం.

27 నుంచి మహబూబ్ సుబహానీ ఉరుసు

కొత్తచెరువు: మండల పరిధిలోని కనిశెట్టిపల్లి గ్రామ సమీపంలో వెలసిన మహబూబ్ సుబహాని ఉరుసు మహోత్సవాలు ఈ నెల 27 నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. 27న గంధం, 28న ఉరుసు మహోత్సవం జరుగుతుందని, ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తలుపుల: మండల కేంద్రంలోని కుమ్మరపేటకు చెందిన ఎంసెట్ ర్యాంక్ విద్యార్థిని అన్నమ్ ఆశాజ్యోతికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆర్థిక సాయం అందించారు. ఆశాజ్యోతి ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించి కడపలోని ఎస్ఆర్‌టీఎస్ కళాశాలలో ఫ్రీ సీటు సాధించింది. హాస్టల్ ఫీజు కోసం తనవంతు సాయంగా ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు.